ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

గురువారం 27 నవంబరు 2025



రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

పాలకుర్తి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వలసంతోష్ బుధవారం తెలిపారు. ఈనెల15న సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్‌స్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్13బాలికల విభాగంలో జోయాశ్రీ, అండర్15 బాలికల విభాగంలో కార్తీక, అండర్15బాలుర విభాగంలో కె నిఖిలేశ్వర్ ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల28,29,30 తేదీలలో ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్, రిసార్ట్స్ మొయినాబాద్, హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయిపోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు



సీఎస్ఐ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

ఖైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్‌నెల ప్రారంభ సందర్భంగా నిర్వహించుకునే సపోస్ క్రిస్మస్‌వేడుకలను మంగళవారం రాత్రి సీఎస్ఐ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ప్రెసిబిటర్ బ్యూలావాట్సన్ ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలకు కరీంనగర్ మండల వైస్‌చైర్మన్ సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం చిన్నారులు, మహిళలు, నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆదర్శం.. ఖని జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో

కళ్యాణ్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో రాజు తనభార్య శివానీని మొదటికాన్పుకోసం ప్రభుత్వ జనరల్‌ఆసుపత్రిలో బుధవారం చేర్పించగా శివాని మగ శిశువుకు జన్మనిచ్చింది. జిల్లాలోనే గోదావరిఖని ప్రభుత్వజనరల్ ఆసుపత్రిలో నెలకు 250నుంచి 300ప్రసవాలు జరుగుతుంటాయి. చాలామంది వైద్యులు బయట ప్రైవేట్‌ఆసుపత్రిలో ప్రసవాలు చేయిస్తుండగా ఆర్ఎంవో రాజు తానుపనిచేసే ప్రభుత్వాసుపత్రిలో తనభార్యకు కాన్పు చేయించారు. ఆర్ఎంవో రాజును మెడికల్ కళాశాలప్రిన్సిపాల్ నరేందర్, సూపరింటెండెంట్ దయాల్‌సింగ్ అభినందించారు.



ఆసుపత్రిలో కుమారుడితో ఆర్ఎంవో రాజు

ప్రొటోకాల్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

పెద్దపల్లిటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వకార్యక్రమాల అమలులో ప్రొటోకాల్ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రొటోకాల్, ప్రభుత్వబ్యాంక్ ఖాతాలనిర్వహణపై జిల్లాఅధికారులతో సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వశాఖలపరిధిలో ఉపయోగించని బ్యాంకుఖాతాల నుంచి ఆర్‌బీఐ ఫ్రీజ్‌చేసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యాచరణ త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వకార్యక్రమాల నిర్వహణ సమయంలో ప్రొటోకాల్ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ శాఖలు తమ పరిధిలో చేసే వివిధకార్యక్రమాలకు తప్పనిసరిగా స్థానిక ప్రజాప్రతి నిధులు, ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రొటోకాల్ నిబంధనలు ప్రకారం ఆహ్వానించా లన్నారు. ప్రొటోకాల్ పాటించడం పట్ల అలసత్వం వహిస్తే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో లీడ్‌బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జడ్పీ సీఈవో నరేందర్, అన్నిశాఖల జిల్లా అధికారులు ,పాల్గొన్నారు.

జిల్లా కోర్టును జిల్లా కేంద్రంలోనే నిర్మించాలి

పెద్దపల్లిటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కోర్టును పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనే నిర్మించాలని బుధవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు నుంచి బైక్‌ర్యాలీగా బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలో బైక్‌ర్యాలీ చేపట్టి కలెక్టరెట్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతప్రభుత్వం ఉన్నప్పుడు కోర్టును కన్నాల శివారులో నిర్మించాలని నిర్ణయించారన్నారు. తరువాతజరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే విజయరమణారావును గెలిపిస్తే జిల్లా కేంద్రంలో నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇప్పుడు రాఘవాపూర్‌లో కోర్టు నిర్మిస్తామని తెలిపాడన్నారు. మాకు పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్మించాలని డిమాండ్ చేశారు.



ర్యాలీ తీస్తున్న న్యాయవాదులు

నేటి నుంచి నామినేషన్లు

- మొదటి విడతకు ఏర్పాట్లు పూర్తి
- 29వ తేదీ వరకు స్వీకరణ
- 30న పరిశీలన, డిసెంబర్3న ఉపసంహరణకు గడువు
- ఐదు మండలాల్లో 99పంచాయతీలకు ఎన్నికలు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు ఈనెల 27న ఉదయం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రఎన్నికల సంఘం మంగళ వారం షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. అందులో భాగంగా జిల్లాలో కూడా మూడు విడతల్లో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా అధికార యం త్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటివిడతలో కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామపంచాయ తీలు, 225వార్డు స్థానాలకు, కమాన్‌పూర్ మండలం లోని 9పంచాయతీలు, 92వార్డు స్థానాలు, రామగిరి మండలంలోని 16పంచాయతీలు, 158వార్డు స్థానా లకు, ముత్తారం మండలంలోని 15పంచాయతీలు, 138 వార్డు స్థానాలు, మంథని మండలంలోని 35 గ్రామపంచాయతీలు, 282 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా గ్రామపంచాయతీల్లో నామినేషన్లు స్వీకరించనున్నా రు. ఈనెల 30న నామినేషన్ల పరిశీలన చేపట్ట ను న్నారు. డిసెంబర్3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వ రకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధిం చా రు. నామినేషన్ల ఫీజు ఎస్సీఎస్టీలు వెయ్యి రూపా య లు, ఇతరులు 2000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

● ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి..

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదునీ ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రచారం సంబందించి అభ్యర్థుల వ్యయవివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేశారు. ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏఈవో (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతిజిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలైన్స్ బృందం ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో

(మిగతా 8వ పేజీలో)

నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

● కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని, నేటి నుంచి స్వీకరించనున్న నామినేషన్ స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మొదటి విడత పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధి కారులకు నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న శ్రీరాంపూర్, కమాన్‌పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాల పరిధిలో ఉన్న 99గ్రామ పంచాయతీలకు, 896వార్డులకు మొదటి విడతలో ఎన్నికలు జరుగుతాయని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ నవంబరు 27న ఉదయం 10 గంటకు విడుదల చేయాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేయ డంతో పాటు పంచాయతీ పరిధి లోని ఓటరు జాబితా వివరాలను ప్రచురిం చాలన్నారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్‌లు చాలా ముఖ్యమైన అంశమని, దీనిపైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. ప్రతి నామినేషన్ కేంద్రం సమీపంలో 100మీటర్ల మార్కింగ్ చేయాలని, స్థానికపోలీసుల సహకారం తీసుకుంటూ అవసరం భద్రత ఏర్పాట్లు కల్పించాల న్నారు. నామినేషన్‌ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీచేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి8, వార్డుసభ్యులకు 6కంటే ఎక్కువ నామినేషన్‌లు దాఖలు అయితే త మకు తెలియ జేయాలన్నారు. ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం ప్రదర్శించ దానికి వీలు లేదన్నారు. ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలను శిక్షణలో పూర్తిస్థాయిలో విచారించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్వోస్, ఏఆర్వోస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా అడుగులు వేయాలి



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష



నివాళులర్పిస్తున్న ఎన్టీపీసీ ఈడీ, అధికారులు

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగస్ఫూర్తి సాధన దిశగా మనమంతా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి, భారతరాజ్యాంగ పుస్తకానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. 2015నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, కలెక్టరేట్ సిబ్బంది తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను పాటించాలి..

పెద్దపల్లిటౌన్: రాజ్యాంగ విలువలను పాటిస్తూ ముందుకుసాగాలని జడ్జీలు కుంచాల సునీతా, కుంచం సప్న అన్నారు. గాయత్రి విద్యానికేతన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడారు. విద్యార్థులకు భారతరాజ్యాంగం ప్రాముఖ్యత, న్యాయవ్యవస్థ పాత్ర, పౌరుల హక్కులు బాధ్యతలు గురించి ప్రేరణాత్మక సందేశాలు అందజేశారు. వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్, కె శ్రీధర్, లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్: గోదావరిఖనిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణకమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంముందు వేడుకలు నిర్వహించారు. రామగుండం మాజీఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్‌పార్టీ మాజీఫ్లోర్‌లీడర్ మహంకాళిస్వామి, కాంగ్రెస్‌పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, సీపీఐ నాయకులు తాండ్ర సదానందం, బీజేపీ పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్‌చేశారు. పలువిద్యాసంస్థల్లో సైతం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

ఎలిగేడు: మండలకేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్‌సంఘం నాయకులు కవ్వంపల్లి బాపయ్య, కవ్వంపల్లి చంద్రయ్య, న్యాతరి పోచయ్య, జల్లి రమేష్, మద్దెల సంపత్, కప్పల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: రాజ్యాంగఫలాలు సామాన్య ప్రజలకు అందాలని ఆర్ట్స్‌కాలేజీ రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్ డాక్టర్‌వీరస్వామి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు వీరస్వామిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో లెక్చరర్లు మాధవిలత, సునీల్, నిర్మల, అరుణ, శ్రీనివాస్, విక్రమాదిత్య, సాయి వంశీ పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామకూడలిలో ఉన్న అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ మాటూరి రత్నం, పల్లె సుమన్, పూరెళ్ళ స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కమిషనర్ మారుతిప్రసాద్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది విద్యార్థినులతో రాజ్యాంగ ప్రాదేశిక పత్రాలను చదివించారు. కార్యక్రమంలో ఈఈ రామన్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

జ్యోతినగర్: ప్రతిపౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, రాజ్యాంగసూత్రాలను పాటించాలని రామగుండం ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సామంత అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎన్టీపీసీ కాకతీయఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పౌరుల హక్కులు, బాధ్యతలు, వ్యవస్థఉన్నతమైన మార్గంలో పయనించేలా మనరాజ్యాంగాన్ని రచించారన్నారు. సచ్‌దేవా పాఠశాలవిద్యార్థులు రాజ్యాంగం గురించిస్కిట్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో పలువిభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు,మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: అందరి ఆరాధ్యదైవం బాబా సాహెబ్ అంబేద్కర్ అని జూలపల్లి మాజీసర్పంచ్ గొల్లపల్లి శంకర్‌గౌడ్, అంబేద్కర్ అవార్డు గ్రహీత ఇరుగురాళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని జూలపల్లి గ్రామపరిధిలోని ఆదర్శనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

మంథనిరూరల్: మండలంలోని గుంజపడుగులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో, బస్టాండువద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్కసదానందం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక చదివించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం శివలీల, ఉపాధ్యాయులు కర్రు సురేష్, రవి, స్వామి, నరేందర్, మాజీ సర్పంచ్‌కుంట రాజు పాల్గొన్నారు.

ముత్తారం: రాజ్యాంగవిలువల మీద అవగాహన కలిగిఉంటే అత్యున్నతపౌరులుగా ఎదుగుతారని కస్తూర్బాస్పెషల్‌ఆఫీసర్ స్వప్నఅన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేశారు.

టాస్క్ సెంటర్‌లో శిక్షణ

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని టాస్క్ సెంటర్‌లో పలుటెక్నికల్ కోర్సులకు ఉచితశిక్షణ అందించనున్నట్లు టాస్క్‌రీజినల్‌సెంటర్ ఇన్‌చార్జి కౌసల్య తెలిపారు. ఇందులో డ్రిగీ పూర్తిచేసిన, టెక్నికల్ స్కిల్‌కోసం పలుఉన్నత విద్యావంతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైతాన్, సీ, సీ++, హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, ఆప్టిట్యూడ్, రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్‌పై కోచింగ్ ఇస్తామని సూచించారు. టాస్క్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆసక్తిగలవారు డిసెంబర్6లోగా జిల్లా కేంద్రంలోని పాతఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోని టాస్క్ సెంటర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9059506807 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రేపు దివ్యాంగులకు ఆటలపోటీలు

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దివ్యాంగులకు ఈ నెల 28న ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 18నుంచి 54ఏళ్ల వయసుగల దివ్యాంగులు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఇందులో అంధులకు పరుగుపందెం, షాట్‌పుట్, చెస్ పోటీలు, శారీరక దివ్యాంగులకు షాట్‌పుట్, జావలిన్‌త్రో, క్యారం బోర్డు, బధిరులకు పరుగు పందెం, జావెలింగ్, షాట్‌పుట్,మానసిక దివ్యాంగులకు పరుగుపందెం, షాట్‌పుట్‌పోటీలు ఉంటాయన్నారు. ఈపోటీలు శుక్రవారం ఉదయం 8గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని గ్రౌండ్‌లో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

మోడల్ స్కూల్‌లో పీఎంసీ క్రీడలు

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామపరిధిలోని మోడల్‌స్కూల్‌లో పీఎంసీ క్రీడలను ఎంఈవో సిరిమల్ల మహేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ వాలీబాల్, కబడ్డీ తదితరక్రీడలు విద్యార్థుల శారీరకఎదుగుదలకు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతివిద్యార్థి చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మండలస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని, ఆదిశగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోచయ్య, పీఈటీలు శ్రీకాంత్, కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

● రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

పెద్దపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. పంచాయతీఎన్నికల నిర్వహణపై ఆమె జిల్లాకలెక్టర్‌లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లాకలెక్టర్ కోయశ్రీహర్ష పాల్గొన్నారు. ఈసందర్భంగా రాణి కుముదిని రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీలకు 2వసాధారణ ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించాలన్నారు. డిసెంబరు 11న మొదటి విడత పోలింగ్, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17నమూడవవిడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు టిపోల్‌లో అప్‌లోడ్ చేశామని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతగా 5మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణకు అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేందుకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేశామ న్నారు. ఎంసీఎంసీ, మీడియాసెల్ ఏర్పాటుకుచర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జడ్పీసీఈవో నరేందర్, జిల్లానోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, అధికారులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

● కార్మిక సంఘాల ధర్నాలు.. వినతి పత్రాలు అందజేత

8 లో..

కొలనూర్ రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఓదెల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలనూర్ రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని బుధవారం నాయకులు సికింద్రాబాద్‌లో రైల్వేచీఫ్ ప్రిన్సిపాల్ ఆపరేటింగ్ మేనేజర్ పద్మజకు వినతిపత్రాన్ని అందజేశారు. కాజీపేట్‌నుంచి బల్లార్షావైపువెళ్లే ప్యాసింజర్ రైలును నిలపాలని కోరారు. సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వైపువెళ్లే ఎక్స్‌ప్రెస్‌తోపాటు కరీంనగర్ నుంచి తిరుమల తిరుపతి వైపువెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను హాల్టింగ్ చేయాలని కోరారు. ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది ప్రజలు కొలనూర్ రైల్వేస్టేషన్ నుంచి కాజీపేట్, సిర్పూర్ మహారాష్ట్ర వైపు రైళ్లలో ప్రయాణిస్తారని అన్నారు. వారందరూ రైళ్ల సౌక ర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వేబోర్డు సభ్యుడు అనమాన శ్రీనివాస్, కాంగ్రెస్‌జిల్లా ప్రధానకార్యదర్శి బైరి రవి గౌడ్, మాజీసర్పంచ్ సామ శంకర్, మాజీ కార్పొరేటర్ జన్ను మధు, జక్కుల మధు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగం పేరుతో మోసం

● నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

ఇల్లంతకుంట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విదేశీ ఉద్యోగం పేరుతో మోసం చేసిన ఎర్రవెల్లి భూమయ్యకు న్యాయస్థానం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1500 జరిమానా విధించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. గాలిపెల్లి గ్రామానికి చెందిన బట్టు ఎల్లయ్య ఉపాధికోసం విదేశాలకు వెళ్లాలని భావించాడు. వల్లంపట్ల గ్రామానికి చెందిన భూమయ్య ఉపాధికోసం ఇరాక్ పంపిస్తానని రూ. 71వేలు తీసుకొని దుబాయ్‌కి టూరిస్టు వీసాపై పంపాడు. అక్కడికి వెళ్లిన తర్వాత రెండునెలలకే ఎల్లయ్యను అక్కడి ప్రభుత్వం భారతదేశానికి తిరిగి పంపించింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు తన డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీనితో భూమయ్య ప్రామిసరీ నోట్ రాసి ఇచ్చాడు. ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఎల్లయ్య అతని భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్ష్యం ప్రవేశపెట్టగా పీపీ విక్రాంత్ కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో సిరిసిల్ల రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



అలిశెట్టి మహేష్(ఫైల్)

సిరిసిల్ల రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దబోనాల శివారులోని రెండో బైపాస్ రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందాడు. పెద్దూర్ శివారులోని డబుల్ బెడ్‌రూం సముదాయంలో నివాసం ఉంటున్న అలిశెట్టి మహేష్(40) వేములవాడ పట్టణంలోని టెంట్‌హౌజ్‌లో పనిచేస్తూ ప్రతి రోజు ఇంటికి వచ్చిపోతుండేవాడు. మంగళవారం ఉదయం పనికి వెళ్లిన మహేష్ రాత్రి 11 గంటలైనా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా వస్తున్నానని చెప్పాడని భార్య భవ్యశ్రీ తెలిపింది. అర్ధరాత్రి సమయంలో వేములవాడ నుంచి సిరిసిల్లకు వచ్చిన మహేష్ బైపాస్ రోడ్డులో నడుచుకుంటూ పోతుండగా వెనుకనుంచి గుర్తు తెలియని వాహనం మహేష్ పైనుంచి పోవడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బుధవారం తెల్లవారుజామున వాహనాదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య భవ్యశ్రీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

● డివిజన్ స్థాయి ఆఫీసులు దొరకక ఇబ్బందులు

● చాలా వరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్న వైనం

● ఏటా లక్షల్లో అద్దె చెల్లింపు.. అయినా వసతుల కొరత

ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడో?



శిథిలావస్థలో కొనసాగుతున్న వేములవాడ పశువైద్యశాల

శిథిలావస్థకు చేరడంతో వేరే చోటకు మార్చిన ఇరిగేషన్ కార్యాలయం

వేములవాడ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం డివిజన్‌గా రూపాంతరం చెంది ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయి..? సంబంధిత డివిజనల్ స్థాయి ప్రభుత్వ అధికారులు ఎవరు అనేది పూర్తిగా ప్రజలకు తెలియకుండా పోయింది. వేములవాడ పట్టణంతో పాటుగా ఆయా పనుల నిమిత్తం డివిజన్ కేంద్రానికి వచ్చే ప్రజలు కార్యాలయాలు ఎక్కడున్నాయో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

● **శిథిలావస్థలో కొన్ని కార్యాలయాలు..**

వేములవాడ మండల పరిషత్ ఆవరణలో మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి సుమారుగా 40 ఏళ్లు కావస్తోంది. దీంతో ఆయా కార్యాలయాలు శిథిలావస్థలో దర్శనమిస్తున్నాయి. ఇరిగేషన్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేశారనే సమాచారం ప్రజలకు అందడం లేదు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం, వేములవాడ రూరల్ తహసీల్దార్, పశువైద్యశాల కార్యాలయాలు వర్షకాలం ఉరుస్తుండడంతో ఫైల్స్, కంప్యూటర్లు తడుస్తున్నాయని, రూరల్ మండలం పరిషత్ కార్యాలయం జడ్పీ భవన్‌లో, ఆర్డీవో కార్యాలయం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఏడీఏ కార్యాలయం వ్యవసాయ మార్కెట్‌లో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి.

● **అద్దె భవనాల్లోనే కొనసాగింపు..**

వేములవాడ పట్టణంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మండల పరిషత్ ఆవరణలోని గతంలో నిర్మించిన ప్రభుత్వ కారాల్యయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో మరికొన్ని ఇరుకు సందుల్లో, సరైన చిరునామా లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.సరైన వసతులు లేకప్రజలు సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఏటా లక్షల్లో ప్రజాధాన్ని అద్దెల రూపంలో చెల్లిస్తున్నప్పటికీ ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్డీవో కార్యాలయం, ఎక్సైజ్ శాఖ, ఐసీడీఎస్, తపాలా, సబ్ రిజిస్ట్రార్, నీటి పారుదల శాఖతో పాటు పలు ముఖ్యమైన కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇరుకు సందులో ఉండటంతో కార్యాలయానికి నిత్యం వందల సంఖ్యలో వచ్చే ప్రజలు వాహనాలు పార్కింగ్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

డీఈలను కలవాలంటే సిరిసిల్లకు వెళ్లాలి..

- కోల కృష్ణస్వామి, వేములవాడ పట్టణం



వేములవాడ డివిజన్‌గా ఏర్పడి సంవత్సరాలు గడుస్తుంది. ఇప్పటి వరకు ఏ కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయో ప్రజలకు స్పష్టంగా తెలియదు. డీఈల కోసం కార్యాలయాల చుట్టు తిరగాల్సి వస్తోంది. వేములవాడలోని కార్యాలయాలకు వెళితే సిరిసిల్లకు వెళ్లి కలవమంటున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..

- చిలుక అంజిబాబు, చందుర్తి



వేములవాడ డివిజనల్ ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడ ఎన్నాయో తెలువడం లేదు. చందుర్తి మండలం నుంచి ఆయా పనుల కోసం వేములవాడ మండల పరిషత్ ఆవరణకు వస్తారు. కొన్ని కార్యాలయాలు శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. వాటి వివరాలతో ఎక్కడ, ఏ కాలనీలో ఉన్నాయో ప్రజలకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం దృష్టి సారించి పక్క భవనాలు నిర్మించాలి.

ఒకరి ఆత్మహత్య

బీర్‌పూర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి):మానసిక వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తుంగూర్ గ్రామానికి చెందిన వెయ్యినూరి చంద్రయ్య(37)అనే వ్యక్తి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. చంద్రయ్య ఆరు సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి కలిగి ఇంటిలో ఎవరు లేని సమయంలో బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడని మృతుడి భార్య వెయ్యినూరి నర్మద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతి



మహిళ మృతదేహం

కోరుట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో బుధవారం ఉదయం ఓ నిర్మాణంలో ఉన్న ఇంటి ఎదుట గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. ఆ మహిళను ప్రత్యేక వాహనం ద్వారా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసి పోలీసులకు సమాచారం అందించారు. మార్గమధ్యలో మహిళ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మహిళ మృతదేహంను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చరీలో పరిచినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మహిళ సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. మహిళ బ్లూ కలర్ చీర జాకిట్ ధరించి ఉన్నట్లు ఎస్సై తెలిపారు. సమచారం తెలిసిన వారు కోరుట్ల ఎస్ఐ 8712656790, సీఐ 8712656820, బ్లూకోర్టు పోలీసు ఫోన్. 9502318200 నంబర్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో బాలిక మృతి.. బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న బంధువులు



మధుశ్రీ(ఫైల్)

కొడిమ్యాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన తిప్పరవేని మధుశ్రీ(11) అనే బాలిక విద్యుదాఘాతంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి గుట్టపైకి మెట్ల మార్గానికి ఆలయ కమిటీ వారు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. కింది మెట్ల వద్ద స్నేహితులతో ఆడుతున్న మధుశ్రీకి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపు బాలిక మృతి చెందింది. తమకు న్యాయం చేయాలని బాలిక బంధువులు బుధవారం ఆలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. మల్యాల సీఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆలయం ఎదుట బైఠాయించిన వారిని సముదాయించారు. ఆలయ కమిటీ నిర్లక్ష్యం కారణంగానే విద్యుత్ ప్రమాదం జరిగిందని ఆందోళనకారులు ఆరోపించారు. ప్రభుత్వ పరంగా మృతురాలి కుటుంబానికి సహాయం అందే విధంగా సహకరిస్తానని సీఐ, ఎస్సై హామీ ఇచ్చారు. విద్యుత్ ప్రమాదానికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో కుటుంబ సభ్యులు, బందువులు ఆందోళన విరమించారు. మృతురాలి తండ్రి తిప్పరవేని నాగరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మధుశ్రీ ఒక ప్రైవేటు పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

బోయినపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వివిధ కారణాలతో ఓ వృద్ధురాలు, మరోవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు బోయినపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండంలోని కొదురుపాక గ్రామానికి చెందిన అంజయ్య(58) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా, వెంకట్రావుపల్లి గ్రామంలో నల్లాల లక్ష్మి నర్సవ్వ(74) వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆత్మహత్యలకు గల కారణాలు తెలియరాలేదు.

ప్రమాదానికి కారణమైన నిందితుడికి జైలు శిక్ష

జగిత్యాల టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో అజాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన నిందితుడు అడువాల నరేష్‌కు న్యాయమూర్తి శ్రీనిజ కొహిర్కర్ నాలుగు నెలల జైలు శిక్షతో పాటు రూ. 200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జగిత్యాల పట్టణానికి చెందిన షేక్ ఫజల్ రహమాన్ జులై30, 2020న రాత్రి ద్విచక్ర వాహనంపై ఉప్పరిపేట నుంచి జగిత్యాలకు వస్తుండగా స్వప్న దాబావద్ద జగిత్యాల నుంచి చల్‌గల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అడువాల నరేష్ అతివేగంగా వచ్చి ఫజల్ రహమాన్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాధితుడికి తీవ్ర గాయాలు కావడంతో మొదట జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ట్రాఫిక్ ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి, విచారణ జరిపి ఛార్జీషీట్ దాఖలు చేశారు. విచారణలో సాక్ష్యాధారాలు పరిశీలించన న్యాయమూర్తి నిందితుడికి 4 నెలల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

● కూతురుకు తీవ్రగాయాలు

వేములవాడ టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామం వద్ద ద్విచక్రవాహనాన్ని లారీ బుధవారం సాయంత్రం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న దంపతులు అబ్దుల్ వసీం(27), ఐఫా (22) అక్కడికక్కడే మృతిచెందగా, వారి రెండేళ్ల కూతురు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన వసీం జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కరీంనగర్‌లో నివాసం ఉంటున్నారు. సిరిసిల్లలో ఆదివారం జరిగే ఐఫా సోదరి పెళ్లికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుంచి వెళుతుండగా, సిరిసిల్ల నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న భార్యభర్తలు వసీం, ఐఫా అక్కడికక్కడే మృతిచెందారు. వారి కూతురు కాలు విరిగి తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

కొడుకుపై విచక్షణారహితంగా దాడి

● సోషల్‌మీడియాలో వైరల్

● కేసు నమోదు చేసిన పోలీసులు



కొడుకుపై దాడి చేస్తున్న రాజయ్య

మల్యాల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): తల్లిని తరచూ ఎందుకు తిడుతున్నావని అడిగిన కొడుకుపై తండ్రి కర్రతో విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ ఘటన మల్యాల మండలం బల్వంతాపూర్, సర్వాపూర్ గ్రామాల మధ్య గల కొండపోచమ్మ ఆలయం వద్ద జరిగింది. తండ్రి రాజయ్య దాడి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మల్యాలకు చెందిన అయితరవేని రాజయ్య, భార్య మల్లవ్వ మధ్య మనస్పర్ధలు రాగా కొన్నేళ్లుగా విడివిడిగా ఉంటున్నారు. మల్లవ్వ తన తల్లిగారిల్లు బల్వంతాపూర్‌లో కొడుకు గణేశ్‌తో ఉంటున్నది. సోమవారం బల్వంతాపూర్ శివారులోని పోచమ్మ ఆలయం వద్ద రాజయ్యను తన తల్లిని ఎందుకు తిడుతున్నావని కొడుకు అడుగడంతో తండ్రి కర్రతో దాడి చేశాడు. ఆ దృశ్యాలు సోషల్‌మీడియాలో రెండు రోజులుగా చక్కర్లు కొట్టగా గణేశ్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రాజయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు.

ఆర్టీసీ బస్సుపై తెగిపడిన విద్యుత్ వైరు

జగిత్యాల టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్సుపై విద్యుత్ సర్వీస్ వైరు తెగిపడింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. నిర్మల్ డిపోకు చెందిన పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం నిర్మల్ నుంచి ఖానాపూర్, మల్లాపూర్, రాయికల్ మీదుగా జగిత్యాలకు చేరుకుంది. కొత్త బస్టాండ్ చౌరస్తా సమీపంలో విద్యుత్ సర్వీస్ వైరు తెగి ఆర్టీసీ బస్సుపై పడింది. గమనించిన డ్రైవర్ హుటాహుటిన బస్సును నిలిపివేసి ప్రయాణికులను దింపివేశాడు. అనంతరం విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా వారు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. తెగిన విద్యుత్ వైరును తొలగించి బస్సును బస్టాండ్‌లోకి తీకుకెళ్లారు.

వావిలాలపల్లిలో ఇంట్లోకి చొరబడిన నక్క



వావిలాలపల్లిలో ఓ ఇంటి వద్ద ఉన్న నక్క

కరీంనగర్ క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ వావిలాలపల్లిలో మంగళవారం రాత్రి అడవి జంతువు నక్క తప్పిపోయి ఒక ఇంటిలోకి చొరబడింది. అటవీ ప్రాంతం నుంచి ఎలా తప్పిపోయిందో తెలియదు కాని ఆ నక్క నేరుగా వావిలాలపల్లిలోని కటకం సునీల్‌రావు ఇంటి ఆవరణలోకి ప్రవేశించింది. రాత్రంతా ఆయన ఇంటిలోని ఆవరణ, స్నానాల గదిలోనే ఉంది. బుధవారం ఉదయం నక్కను చూసేందుకు స్థానికులు రాగా వారి అలికిడితో ఇంటిలో నుంచి బయటకు పారిపోయింది. నక్క శాతవాహన విశ్వవిద్యాలయం గుట్ట ప్రాంతం, రేకుర్తి, మల్కాపూర్ గుట్టల ప్రాంతాల నుంచి వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. నక్కలు ఎక్కువగా కోళ్లు, పక్షులను ఆహారంగా తీసుకుంటాయి. ఆహారం వెదుకుతూ దారితప్పిపోయి పట్టణంలోకి ప్రవేశించి ఉంటుందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కరీంనగర్ క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూర్ గ్రామంలోని ఒక వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి(40-45) మృతదేహం మంగళవారం లభ్యమైందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మృతుడిని గుర్తించినవారు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి ఫోన్. 8712670764, ఎస్ఐ టి నరేష్ ఫోన్. 8712574753, ఎస్ఐ లక్ష్మారెడ్డి ఫోన్ 9000884443లో సమాచారం అందించాలని కోరారు. మృతుడు ఫుల్ టీ షర్ట్, బ్యాగీ ప్యాంట్, బూం బూట్లు ధరించి ఉన్నాడని తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుల బైండోవర్

కరీంనగర్ క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలంలో బెల్ట్‌షాపులు నిర్వాహకులతో పాటు పాత నేరస్థులను బుధవారం బైండోర్ చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మొగ్ధుంపూర్, తీగలగుట్టపల్లి, చామనపల్లి గ్రామాలకు చెందిన శివసాయి, రవి, శ్రీనాథ్, పర్శరాం, భూమయ్య, శ్రీనివాస్‌లను కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట హాజరుపరచి లక్ష రూపాయల స్వంత పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు. రూరల్ మండలంలో బెల్ట్‌షాపులు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు.

శ్రీరాంసాగర్‌లో నిలకడగా నీరు

జగిత్యాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం స్వల్పంగా నీరు వస్తోంది. దీంతో డ్యామ్‌లో నీరు నిలకడగా ఉంది. ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి 1,338 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 80.501 టీఎంసీలు కాగా అంతే స్థాయి నీటి మట్టంతో ప్రాజెక్టు నిండుకుండలా ఉంది. ప్రాజెక్టులోకి ఈ యేడాది జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 948.052 టీఎంసీల నీరు వచ్చి చేరగా, ప్రాజెక్టు నుంచి 880.339 టీఎంసీల నీరు దిగువకు వదిలారు.

ఫుట్‌బాల్ ఆడుతూ గాయపడిన విద్యార్థి

- చికిత్స పొందుతూ మృతి

పెద్దపల్లిటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లికి చెందిన పదవతరగతి విద్యార్థి కనవేన ప్రతీక్(14) మంగళవారం స్కూల్‌లో ఫుట్‌బాల్ ఆడుతూ గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెదపల్లి, చీకురాయి రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో ప్రతీక్ పదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో మంగళవారం ఆటల పీరియడ్‌లో ఫుట్‌బాల్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి పోయాడు. కొద్దిసేపటికి వాంతులు చేసుకున్నాడు. దీంతో అతన్ని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలించారు. అక్కడి వైద్యులు ప్రతీక్ తలలో రక్తం గడ్డకట్టిందని తెలిపారు. ఈ క్రమంలో అక్కడే చికిత్సపొందుతూ రాత్రి 11గంటలకు ప్రతీక్ మృతి చెందాడు. ప్రతీక్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతీక్ రెండు కళ్లు దానం

ప్రతీక్ ప్రమాదశాత్తు మరణించగా అతని కళ్లను దానం చేసేందుకు తండ్రి ఒప్పుకున్నారు. ప్రతీక్ తండ్రి కుమారస్వామి అతడి రెండు కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి దానం చేస్తామని తెలిపాడు. లయన్స్ క్లబ్‌కు సంబంధించిన నిపుణులు ప్రతీక్ కళ్లు సేకరించి ఎల్వీప్రసాద్ ఆస్పత్రికి పంపించారు.

గుప్త నిధుల కోసం వేట

● స్వామిజీ వేషంలో ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురి అరెస్ట్ ● సీఐ వెంకటేశ్వర్లు



నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

కోనరావుపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గుప్త నిధులు ఉన్నాయని, వాటిని తీసే నెపంతో డబ్బులు కాజేసి స్వామిజీ వేషంతో మోసం చేస్తున్న ముగ్గురిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించగా, మరొకరు పరారీలో ఉన్నట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గు వేణు ఇంటికి పెద్దూరు గ్రామానికి చెందిన మేకల నరేష్ స్వామిజీ వేషంతో వచ్చి మీకు మంత్రాలు చేశారని, నయం చేస్తానని చెప్పి యంత్రం కట్టి 3 వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ స్వామిజీ వేషంలో వచ్చిన నరేష్ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవాలని ప్లాన్ ప్రకారం మీ ఇంటిలో గుప్త నిధులు ఉన్నాయని, తనకు తెలిసిన బాబాను పిలిపించి నిధులు తీస్తానని నమ్మబలికాడు. దీంతో వేణు నమ్మి మరో 50 వేల రూపాయలు ఇచ్చాడు. డబ్బులు కాజేసిన నరేష్‌తో పాటు పెద్దూరు గ్రామానికి చెందిన కడవంచ ప్రసాద్, చంద్రంపేటకు చెందిన సదుల దేవేందర్ కలిసి వేణు ఇంటికి వచ్చి రాత్రిపూట పూజలు చేసినట్లు నటించి నిధి కోసం తవ్వినట్లు చేసి అందులో వెంట తెచ్చుకున్న విగ్రహం కనిపించేలా చేసి ఆ విగ్రహాన్ని వెంటనే మూసేశారు. ఇంటిలో నాగబంధం ఉందని, ఇలానే తవ్వితే ప్రాణం నష్టం కలుగుతుందని నమ్మించారు. ఆ నిధిని తీయడానికి అఘోరాలను పిలిపించాలని మరో మూడు లక్షల 40 వేల రూపాయలు ఖర్చు అవుతాయని, సగంలో ఆపేస్తే ఇబ్బందులు కలుగుతాయని బెదిరించారు. భయపడ్డ వేణు అందుకు ఒప్పుకుని మూడు లక్షల 40 వేల రూపాయలు ఇచ్చాడు. దీంతో ఆ ముగ్గురు కలిసి చంద్రంపేటకు చెందిన సదుల రాజేశం అనే మరొక వ్యక్తిని అఘోరీ వేషం వేయించుకొని రాత్రిపూట ఇంటికి వచ్చి పూజలు నిర్వహించి గుప్త నిధుల కోసం వేట ప్రారంభించినట్లు నటించారు. నిధుల కోసం తవ్వుతుండగా అందులో నుంచి వారి వెంట తెచ్చుకున్న కోరలు తీసిన నాగుపాము వచ్చి కాటేసినట్లుగా చేసి కాటేసిన వ్యక్తి నురగలు తీస్తున్నట్లు నటిస్తూ హాస్పిటల్ తరలించాలని వేణుని బెదిరించగా మరో 15 వేల రూపాయలు ఇచ్చి ఆసుపత్రికి తర లించినట్లు సీన్ క్రియేట్ చేశారు. అప్పటి నుంచి నరేష్ మరో ముగ్గురు వ్యక్తులు కనిపించకపోవడంతో ఆచూకీ తెలుసుకొని పెద్దూర్ గ్రామంలో ఉంటున్న నరేష్‌ను తన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా డబ్బులు ఇవ్వనని బెదిరించాడు. దీంతో వేణు కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాద్ శివారులో ముగ్గురిని పట్టుకొని వారి వద్ద నుంచి మూడు లక్షలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించగా, రాజేశం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బందిని సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

కొట్టుకుపోయి.. ప్రమాదకరంగా మారి..



ప్రమాదకరంగా మారిన వాగుపై రహదారి

ఎల్లారెడ్డిపేట, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామ శివారులోని మానేరు వాగు ఉధృతికి సీసీ రహదారి కొట్టుకుపోయింది. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాలకు రాకపోకలు సాగించే రోడ్డు ధ్వంసమైంది. వరద ప్రవాహం తగ్గడంతో సీసీ శిథిలాలు వాగులో తేలాయి. రహదారి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు అదుపు తప్పి గాయాలకు గురవుతున్నారు. మరమ్మతులు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఆసుపత్రుల పాలవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాగుపై ఉన్న రహదారికి మరమ్మతులు చేసి ప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నారు.

భీమన్న సన్నిధిలో భద్రత పటిష్టం

- అదనంగా 12మంది స్పెషల్ పోలీసుల కేటాయింపు
- నోడల్ అధికారిగా స్పెషల్ బ్రాంచి ఎస్ఐకి బాధ్యతలు



హోంగార్డులతో మాట్లాడుతున్న ఈవో రమాదేవి

వేములవాడ టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రతను పటిష్టం చేశారు. రాబోయే మేడారం సమ్మక్క, సారలక్క జాతర సందర్భంగా వేములవాడకు లక్షలాది భక్తులు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ అయినందున రద్దీకి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టారు. నోడల్ అధికారిగా స్పెషల్ బ్రాంచి ఎస్ఐ రాజ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఇతను 30మంది పోలీస్ ఫోర్స్‌తో సిద్ధంగా ఉంటారు. వీరేకాకుండా ప్రతి సోమ, శుక్ర, ఆదివారాల్లో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి సీఐ, ఇద్దరు ఎస్ఐలు నిరంతరం భద్రతా చర్యల్లో భాగస్వాములవుతారు. ఇప్పటికే 10 ప్లస్ 2 స్పెషల్ పోలీస్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్) ఆలయ భద్రతలో పాలుపంచుకుంటుంది. ప్రస్తుతం భీమేశ్వరాలయంలో భక్తుల దర్శనాలు కొనసాగడంతో అదనంగా పోలీస్ ఫోర్స్ కావాలని లేఖ రాయడంతో అదనంగా 12మంది స్పెషల్ పోలీస్ ఫోర్స్‌ను కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చారు. వీరంతా షిఫ్ట్‌ల వారీగా ఆలయ భద్రతా విధుల్లో ఉంటారు. వీరే కాకుండా రాజన్న ఆలయానికి 36మంది హోంగార్డులను కేటాయించారు.

హోంగార్డులకు ఈవో సూచనలు

భీమేశ్వరాలయంలో విధులు నిర్వహించే హోంగార్డులకు ఆలయ ఈవో ఎల్. రమాదేవి బుధవారం పలు సూచనలు చేశారు. హోంగార్డులు నిర్వహించే ప్రాంతాల్లో తప్పకుండా కనిపించాలని, భక్తులకు సహాయం మాత్రమే చేయాలని, ఎలాంటి దర్శనాలకు, ప్రలోభాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఎవరైనా దర్శనాలకు వెళ్లాలనుకుంటే నేరుగా కలిస్తే ఏర్పాట్లు చేస్తామని సూచించారు.

కూరగాయల సాగుకు ప్రోత్సాహం

- రైతులకు రాయితీ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు



హుజూరాబాద్‌రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేం దుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందిస్తోంది. కూరగాయల నారు, శాశ్వత పందిళ్లు, మల్చింగ్, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం, ట్రెల్లిసింగ్‌కు(ఊతం)ల కోసం పలు రాయితీలు ఇస్తున్నది. మండలవ్యాప్తంగా 90 ఎకరాల్లో మాత్రమే కూరగాయల పంట లను సాగు చేస్తున్నారు.

• శాశ్వత పందిళ్లు

బీర, కాకర వంటి తీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత పందిళ్ల నిర్మాణానికి 50 శాతం రాయితీ ఇస్తున్నారు. ఒక యూనిట్‌కు రాయితీ రూ.50 వేలు (విస్తీర్ణం అర ఎకరం) ఐదు యూనిట్ల వరకు రైతుకు అవకాశం ఉంటుంది.



రాంపూర్ గ్రామంలో కూరగాయల పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖాధికారులు

• మల్చింగ్‌తో ఉపయోగాలు

కూరగాయల సాగులో కలుపు సమస్యను అధిగమించడానికి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడానికి మల్చింగ్ ఉపయోగపడుతుంది. ఎకరానికి రూ. 8 వేల వరకు రాయితీ ఉంటుంది. ఒక రైతు 5 ఎకరాల వరకు రాయితీ పొందవచ్చు.

• అంటు మొక్కలకు రాయితీ

భూమి ద్వారా సంక్రమించే వివిధ తెగుళ్ల, చౌడు నేలలకు తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే అంటు మొక్కల(వంగ)కు ప్రభుత్వం ఎకరానికి రూ. 30 వేల వరకు రాయితీ ఇస్తుంది. పరిమితి ఒక ఎకరం.

• ట్రెల్లిసింగ్ (ఊతం)

ట్రెలిస్లింగ్ విధానంలో టమాట ఇతర కూరగాయల పంటలు సాగు చేయడానికి ఎక రానికి రూ. 10 వేల రాయితీ సదుపాయం కల్పించబడింది. రాయితీ ఒక ఎకరానికి మాత్రమే పరిమితం. దీంతో పాటు బిందు సేద్యానికి ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం, తుంపర్ల సేద్యానికి 75 శాతం రాయితీ ఉంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారులు కోరుతున్నారు.

• కూరగాయలకు రాయితీ

టమాట, వంగ, పచ్చి మిరప, క్యాబేజి, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయల నారుపై ప్రభుత్వం రైతులకు వందశాతం రాయితీ ఇస్తుంది. కావాల్సిన నారు కోసం రైతులు సిద్దిపేట జిల్లాలోని ములుగు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సంప్రదిస్తే ఉచితంగా పెంచి ఇస్తారు. అందుకు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలతో 30 రోజుల ముందు ఉద్యానవన శాఖాధికారిణి కలవాలి.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



- మంజువాణి, మండల ఉద్యానవనశాఖాధికారి, హుజూరాబాద్

రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపాలి. ఇక్కడి రైతులు ఉద్యానవన పంటలను చాలా తక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. కూరగాయల సాగు చేస్తే ఉద్యాన శాఖ నుంచి ఎక్కువ మొత్తంలో రాయితీలు వస్తున్నాయి. రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని లాభాలు పొందాలి.

రాజన్న హుండీ ఆదాయం రూ. 94.29లక్షలు

వేములవాడ టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.94.29లక్షలు సమకూరింది. బుధవారం భీమేశ్వరసదన్ పై అంతస్తులో ఆలయ హుండీలను లెక్కించారు. 94.20లక్షల నగదు, 67.500 గ్రాముల బంగారం, 4కిలోల వెండిని భక్తులు కానుకలుగా సమర్పించారని ఆలయ ఈవో ఎల్. రమాదేవి తెలిపారు. ఈ హుండీల లెక్కింపులో కరీంనగర్ సహాయ కమిషనర్ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజనమండలి సేవా సమిత సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలి

పాలకుర్తి, వంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం 21 నవంబరు 2025నుంచి 29కార్మిక చట్టాల స్థానంలో అమలుచేసిన 4లేబర్ కోడ్లను రద్దుచేసి 29చట్టాలను యథావిధంగా అమలులోకి తీసుకురావాలని బుధవారం పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్‌జిల్లా కమిటీ ఓ పత్రిక ప్రకటనలో డిమాండ్ చేసింది. పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధానకార్యదర్శి బొడ్డుపల్లి రవి ఆ ప్రకటనలో పలు అంశాలను పేర్కొన్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాలను కోడ్లుగా మార్చి కార్మికులకు అందనీయకుండా చేస్తుందని ఆరోపించారు. నాలుగు కోడ్లను నిలువరించి కార్మికచట్టాలను అమలు చేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 బాస్కెట్‌బాల్ పోటీలను డీఈవో శ్రీరాం మొండయ్య బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వహణ కార్యదర్శి బి.వేణుగోపాల్, రాష్ట్ర ఎస్‌జీఎఫ్ పరిశీలకులు కౌముదిని పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న వారిపై కేసు

శంకరపట్నం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం మెట్‌పల్లిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదైంది. మెట్‌పల్లికి చెందిన అంతడుపుల మహేందర్, తోట సతీష్ అక్రమంగా జేసీబీ, ట్రాక్టర్ ద్వారా మట్టి రవాణా చేస్తుండగా పట్టుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

నాణ్యతా లోపంతోనే కూలిన చెక్‌డ్యామ్

పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు



మాట్లాడుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

కరీంనగర్ అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం గుంపుల-తనుగుల మధ్యన మానేరు వాగులోని చెక్‌డ్యామ్ నాణ్యతా, డిజైన్ లోపంతో కూలిపోయిందని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. బుధవారం కరీంనగర్ ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. చెక్‌డ్యాంను పేల్చివేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని, కుంగిపోయిందని నిరూపిస్తే మీరు రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అని మాజీ మంత్రి హరీష్‌రావుకు సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ హయాంలో అవినీతితోనే ఆ చెక్ డ్యామ్ కూలిందన్నారు. లోతు నుంచి నిర్మాణం జరపకుండా, ఇసుకపై చెక్‌డ్యాం నిర్మించినందునే కొట్టుకుపోయిందన్నారు. చెక్‌డ్యాంను కూల్చివేశారంటూ మాజీ మంత్రి హరీష్‌రావు దుష్ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలను నిజంలా నమ్మించడంలో ఆయన దిట్టని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నుంచి మల్హర్ మండలం వరకు సుమారు రూ.300 కోట్లు వెచ్చించి 23 చెక్ డ్యామ్‌లు నిర్మించారని, వారి ప్రభుత్వంలోనే 8 చెక్ డ్యామ్‌లు కూలిపోయాయని అన్నారు. కేవలం ఇసుక కోసమే చెక్ డ్యామ్‌లు నిర్మించిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు కమీషన్‌ల కోసం అవినీతికి పాల్పడ్డారన్నారు. తేదీ ఖరారు చేస్తే... బీఆర్‌ఎస్ హయాంలో కూలిన చెక్ డ్యామ్‌లు చూపిస్తానన్నారు. ఇసుక మాఫియా కాదు, కేసీఆర్ కుటుంబం ఇసుక దొంగలు అన్నారు. ఇదే ఇసుక దొంగలు రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల బాధితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి దళితులను జైలుకు పంపించారన్నారు. దోచుకున్న సొమ్ము కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు గొడవ పడుతూ రోడ్డున పడుతుతున్నారన్నారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెక్‌డ్యాం కాంట్రాక్టు వచ్చినప్పుడు బీఆర్‌ఎస్ పార్టీలోనే ఉన్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అర్బన్ బ్యాం క్ చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితెల ప్రణవ్ బాబు, ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, మాజీ జెడ్‌పీటీసీ సారయ్యగౌడ్, గర్రెపల్లి సత్యనారాయణ, జాని, కాశెట్టి శ్రీనివాస్, ఆకుల నర్సయ్య తదితరులున్నారు.

చింతకుంటలో ఎస్‌జీఎఫ్ సాఫ్ట్‌బాల్ పోటీలు



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు టి శోభారాణి

భగత్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-17 సాఫ్ట్ బాల్‌పోటీలను ప్రధానోపాధ్యాయులు శోభారాణి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా నుంచి 300 మంది బాలబాలికలు పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి బి.వేణుగోపాల్‌రావు, సీహెచ్ సంపత్‌రావు, అంతటి శంకరయ్య, అడెపు శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు భూషణరావుపేట విద్యార్థిని

కథలాపూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా పతంగి పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో మండలంలోని భూషణరావుపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి శ్రీవర్షిణి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు నల్ల రాజయ్య తెలిపారు. అండర్ 19 విభాగంలో వచ్చే నెల 20న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఎంపికైన శ్రీవర్షిణిని ఉపాధ్యాయులు, పీఈటీ వాసం నవీన్‌కుమార్ అభినందించారు.

రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ పోటీలు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కృష్ణ

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల బ్రోచర్‌ను బుధవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ ఆవిష్కరించారు. డిసెంబరు 7న వేములవాడలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వాహకులు నేరెళ్ల శ్రీధర్‌గౌడ్, రాష్ట్ర కుంగ్‌ఫూ యూనిటీ ఆఫ్ తెలంగాణ బాధ్యుడు అలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య



రామ్‌కిరణ్ (ఫైల్)

కాజీపేట, నవంబరు 26 (ఆంధ్ర జ్యోతి): జీవితంపై విరక్తితో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కాజీపేటలో జరిగింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు గుర్రం రామ్‌కిరణ్(24) కాజీపేట రైల్వేస్టేషన్‌లో అప్రెంటీస్ చేస్తూ స్థానికబాపూజీనగర్‌లో స్నేహితులతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. కాగా, కొంతకాలంగా రామ్‌కిరణ్ మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి భోజనం చేసి నిద్రపోయాడు. ఉదయం చూసే సరికి రూంలో ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

- తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్



నియామక పత్రాలను అందిస్తున్న రాజశేఖర్

సిరిసిల్ల టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులను టెట్ అర్హత పరీక్ష నుంచి ప్రభుత్వం మినహాయించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తపస్ జిల్లా సమావేశం జరిగింది. తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి జిల్లాలోని 13 మండలాల అధ్యక్ష, కార్యదర్శుల పదవులకు ఎన్నికలను నిర్వహించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేసి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 ఆగస్టు 23 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష నుంచి మినహాయించాలని అన్నారు. అదే విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, 51 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణారెడ్డి, జోనల్ ఇన్‌చార్జిలు గడ్డం మైపాల్‌రెడ్డి, కమ్మరికుంటు సుధాకర్ పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘ నాయకులు

గణేశ్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని, 42 శాతం రిజర్వేషన్ హామీపై కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అజయ్ అన్నారు. బుధవారం ఉమ్మడి జిల్లా స్థాయి కార్యకర్తలతో నగరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్పష్టంగా హామీ ఇచ్చిన 42బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలపై చూపుతున్న నిర్లక్ష్యమన్నారు. బీసీలను ఓటు బ్యాంక్‌గా చేసుకొని ఎన్నికల సమయంలో 42 రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు.

జాతీయ రహదారి పనులపై పెద్దపాపయ్యపల్లిలో ఆందోళన

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపాపయ్యపల్లి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి పనుల వద్ద బుధవారం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఆందోళన విషయం తెలుసుకున్న సీఐ కరుణాకర్ ఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామంలో ప్రధాన రహదారి పక్కన సర్వీసు రోడ్డు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దీనికి తోడు కాలువల్లో మురుగు నీరు నిలిచి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సీఐ రోడ్డు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు పనులకు ఆటంకం కలిగించవద్దని గ్రామస్థులను కోరారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లడుతున్న ఎస్‌సిఆర్‌టి పరిశీలకురాలు చందన

తంగళ్లపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల, బద్దనపల్లి, తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎస్‌సిఆర్‌టి రాష్ట్ర పరిశీలకురాలు చందన బుధవకారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లర్నింగ్ నడుస్తున్న బద్దనపల్లి ప్రాథమిక పాఠశాలతో పాటు తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి, టీచింగ్ డైరీస్, బేస్ లైన్ మీట్ లైన్ ఎగ్జామ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం ప్రార్థన సమయానికి హజరై ఉపాధ్యాయుల హజరు తదితర అంశాలను పరిశీలించారు.

సర్పంచ్‌గా పోటీ చేయాలంటే..

• మీకు తెలుసా

చందుర్తి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే వారు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది.

- ఎన్నికల్లో నామినేషన్ వేసే వ్యక్తులు 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. అభ్యర్థి ప్రతిపాదకుడు సంతకం చేసిన నామినేషన్ ఉదయం 10.30 నుంచి 5 గంటల లోపు సమర్పించాలి.
- ప్రతిపాదకుడు కచ్చితంగా సంబంధిత వార్డు ఓటర్ లిస్టులో నమోదై ఉండాలి. అభ్యర్థి ప్రతిపాదకుడు ఇంటి టాక్స్ కట్టి గ్రామ పంచాయతీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి.
- డిపాజిట్ రుసుము సర్పంచ్ రూ. 2,000, వార్డు అభ్యర్థికి 500. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కుల ధ్రువీకరణ ఇవ్వాలి. లేదంటే నామినేషన్ ఫారంలోని పార్ట్-111లో డిప్యూటీ తహసీల్దార్‌తో సంతకం చేయించాలి.
- రిజర్వుడు కేటగిరీ అభ్యర్థుల డిపాజిట్ రుసుము సర్పంచి అభ్యర్థికి రూ. 1000, వార్డు అభ్యర్థికి 250 ఇద్దరు సాక్షుల స్వీయ ధ్రువీకరణ ఇవ్వాలి.
- రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని చెప్పే డిక్లరేషన్‌పై సంతకం చేసి ఇవ్వాలి. అభ్యర్థి తన గుర్తింపు కార్డు కోసం ఫోటోను సమర్పించాలి.
- స్క్రూటీని రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదురుగా హాజరు కావాలని ఎన్నికల అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ రాధ పేర్కొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలకు రూ. 20 లక్షలు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పిట్టల రవీందర్

సుభాష్‌నగర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ మత్స్యకారుల సహకార సమాఖ్య మాజీ చైర్మెన్ పిట్టల రవీందర్ అన్నారు. బుధవారం నగరంలోని రెవెన్యూ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్యకార్మికుల 4వ రాష్ట్ర సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తరువాత దేశవ్యాప్తంగా ఉన్న 4 కోట్ల మత్స్యకారులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 20వేల కోట్లతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని ప్రారంభించిదని తెలిపారు. ముఖ్యంగా మత్స్యకారుల ఆదాయం రెట్టింపు కోసం ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారని అన్నారు. అయితే రాష్ట్రంలో సంప్రదాయ మత్స్యకారుల సగటు వార్షికాదాయం రూ. 50వేలు మాత్రమేనని, అంటే నెలకు కేవలం రూ. 4వేలు మాత్రమేనని తెలిపారు. నెలకు 4వేల రూపాయల ఆదాయంతో కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ప్రశ్నించారు. అయితే 20వేల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న ప్రభుత్వం అవి ఎవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం మత్స్యకారుల సగటు ఆదాయం రూ. 8వేలని ప్రభుత్వం చెబుతుందని, ఇది ఎక్కడుందని ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అందించే మొత్తంతో కూడా సరితూగదన్నారు. మత్స్యకారులు చేపట వేటకు వెళ్ళి ప్రమావశాత్తు చనిపోతే రూ.4 లక్షలు ఇస్తామని కేంద్రం ప్రకటిస్తే, అంతకంటే ఒక లక్ష మొత్తం 5 లక్షలు ఇస్తామని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని తెలిపారు. అయితే 2018 నుంచి 2023 వరకు 584 మంది మత్స్యకారులు చేపలవేటకు వెళ్లి మరణించారని, వారికి ఇంతవరకు ఒక్కపైసా కూడా ప్రభుత్వ పరంగా అందలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు అందచేయాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిజర్వాయర్లల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పిట్టల వెంకటేష్, ప్రధానకార్యదర్శి గణేశ్, గుడికందుల సత్యం, వర్ణ వెంకట్‌రెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, పప్పు సదానందం, రమేశ్,యు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో బీసీ యువజన సంఘం నిరసన

గణేశ్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ చౌక్‌లో కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసుపెద్ది శ్రీధర్ రాజు మాట్లాడతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించే విషయంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ రవీంద్రచారి, ఉమామహేశ్వర్, నరాల శ్రీకాంత్ ఉన్నారు.

నేటి నుంచి నామినేషన్లు

(5వ పేజీ తరువాయి)

ఎంసీఎంసీ కమిటీ, జిల్లా మీడియాసెల్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రచారంలో ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల నేపథ్యంలో డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదులు తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఎంసీసీ అమలులో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్‌చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు ఇవ్వనున్నారు. సీజ్‌చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు సంబంధిత అధికారి వివరాలు రసీదులో పేర్కొననున్నారు. గ్రామాలరిజర్వేషన్ వివరాలను టిపోల్‌లో అప్‌లోడ్‌చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేందుకు ఎఫ్ఎస్టీ,ఎస్ఎస్టీ బృందాలనుఏర్పాటు చేశారు.

బీసీలకు తక్షణమే 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

పెద్దపల్లిటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీసీల ప్రయోజనాలను విస్మరించొద్దని, తక్షణమే 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ నాయకులతో కలిసి బీసీ జేఏసీ జిల్లాచైర్మన్ దాసరి ఉష జీవో ప్రతులను దహనం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేడు మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, షాపుల బంద్ చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా బీసీల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు తమ మొండితనాన్ని వీడి, తక్షణమే రద్దు చేసిన జీవోను మళ్లీ అమలు చేయాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.



నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, వైస్‌చైర్మన్ కొండి సతీష్, జిల్లా, మండల కన్వీనర్లు సలేంద్ర కొమ్రయ్య, బి భూమేష్, ఆసారి రాజయ్య యాదవ్,కన్న రమేష్ గౌడ్,తోట రాజ్‌కుమార్, నోమురి శ్రీధర్,బి.భూమయ్య, కొండయ్య, అలువాల రాజేందర్, కలవేన రాజేందర్, డి.అశోక్, జి.రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ ఇసుక పాలసీని అమలు చేయాలి

జ్యోతినగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రామగుండం, ఎన్టీపీసీ, మేడిపల్లి గోదావరి ప్రాంతంలో ఫ్రీ ఇసుక పాలసీని అమలు చేసి 2వేలమంది ట్రాక్టర్ల లేబర్లకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఎన్టీపీసీ ట్రాక్టర్‌ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, కార్యదర్శి మంథని శివ కోరారు. బుధవారం ఎన్టీపీసీలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు విజ్ఞప్తి చేశారు. గతంలో ఫ్రీఇసుక పాలసీ వల్ల లేబర్లకు ఉపాధి దొరికిం దని తెలిపారు. మరోసారి ఇసుక పాలసీ అమలు చేసి, లేబర్ల జీవితంలో వెలుగులు నింపాలని వారు కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు బండారి రాజేందర్, పోతరాజు అంజయ్య, సుధాకర్ రెడ్డి, వేముల వెంకటేష్, ఈదునూరి కుమార్, పాల్గొన్నారు.

జనగామలో ఉచిత వైద్యశిబిరం

కళ్యాణ్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల నివారణపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖవైద్యులు హర్షిత్ అన్నారు. బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జనగామాలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డీ ఎకో, మధుమేహ, బీపీపరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీష్ పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయస్వామి నవరాత్రి ఉత్సవాలు

మంథని, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దత్తా త్రేయస్వామి ఆలయంలో స్వామివారి నవరాత్రి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గర్భాలయంలోని శ్రీదత్తాత్రేయస్వామికి, ఉత్సవమూర్తికి ఆలయ అర్చకులు అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. దత్తజయంతిని పురస్కరించుకొని స్వామికి మహాభిషేకం, హోమం, పల్లకిసేవ నిర్వహిస్తున్నారు. భక్తులు గురు చరిత్ర పారాయణం కోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఖని అయ్యప్పస్వామి ఆలయంలో ధ్వజారోహన కార్యక్రమం

సుబ్రమణ్యస్వామికి అభిషేకాలు..

సుబ్రమణ్యస్వామి షష్టి సందర్భంగా మంథనిలోని అయ్యప్పస్వామి ఆలయంలోని సుబ్రమణ్యస్వామికి, నాగుసందిలోని నాగమ్మ, బోయినిపేటలోని నాగులమ్మకు, మండలంలోని గాజులపల్లి శ్రీసంతాన నాగేంద్రస్వామికిభక్తులు బుధవారం ఆవుపాలతో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవల్లి-దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఉత్సవ విగ్రహాలకు వైభవంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. భక్తులకు ప్రసాదాల వితరణ, అన్నదానం చేశారు.

గోదావరిఖనిలో..

కోల్‌సిటీటౌన్: సుబ్రహ్మణ్యస్వామి షష్టి వేడుకలు బుధవారం గోదావరిఖనిలోని అయ్యప్పస్వామిఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. అలాగే ధ్వజారోహనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ అన్నదానట్రస్ట్ గుమ్మడి కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఎన్నికలకు సర్వం సిద్ధం

మంథని/మంథనిరూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మంథని డివిజన్‌లోని వివిధ మండలాల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వాహణ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ సాగనుంది. ఉదయం 10:30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అభ్యర్థుల నుంచి అధికార్లు నామినేషన్లు స్వీకరిస్తారు. మంథని మండలంలో 35గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, 282వార్డుల స్థానాలకు నామినేషన్‌ల కోసం గ్రామ పంచాయతీల వారిగా క్లస్టర్ గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారు.

ముత్తారం: మండలంలో ఎన్నికల నామినేషన్లకు ఆయాక్లస్టర్లలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ముత్తారం ఎంపీడీవో సురేష్ తెలిపారు. ముత్తారం మండల ఎంపీడీవో కార్యాల యంలో కార్యదర్శులతో ఎంపీడీవో బుధవారం సమావేశం నిర్వహిం చారు. నేటి నుంచి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణను చేపట్టనున్నట్లు తెలిపారు.

రామగిరి: స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల తొలివిడత ప్రక్రియ ప్రారంభం అయింది. తొలివిడత ఎన్నికల్లో మండలంలోని 16గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సుల్తానాబాద్: మండలంలో 27గ్రామ పంచాయతీలుండగా వీటిలో 246వార్డు స్థానాలు ఉన్నాయి. 27 సర్పంచ్ స్థానాలకు, 246 వార్డు స్థానాలకుగాను 246 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మండలంలో ఎన్నికల నిర్వహణకు గాను మొత్తం 800 మంది ఎన్నికల సిబ్బందిని ఎంపికచేసి వారికి ఎన్నికల విధులను అప్పగించినట్లు తెలిపారు. మండలంలోని 27గ్రామ పంచాయతీలు ఉండగా ఆయాగ్రామాలకు సర్పంచ్‌లుగా పోటీచేసే వారు మాత్రం ఎనిమిది క్లస్టర్ కేంద్రాల్లో మాత్రమే నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. మండలంలో సాంబయ్యపల్లి, గర్రెపల్లి, ఐతరాజుపల్లి, గట్టేపల్లి, కనుకుల, రేగడిమద్దికుంట, చిన్నబొంకూరు, నారాయణపూర్ గ్రామాలను క్లస్టర్ కేంద్రాలుగా నిర్ణయించారు. డిసెంబరు 17న ఎన్నికలు ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు పూర్తవుతాయి. మధ్యాహ్నం మూడు గంటలకు పోలింగ్ జరిగిన కేంద్రాలలో ఫలితాలు వెల్లడిస్తామన్నారు. అదే రోజు సాయంత్రం వరకు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహిస్తామన్నారు. వీలు కాని పక్షంలో మరుసటి రోజు నిర్వహిస్తామన్నారు.

ఘన సన్మానం

కమాన్‌పూర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదివరాహస్వామిక్షేత్రాన్ని దర్శించుకున్న ఎన్టీపీసీ వైశ్యసంఘం అధ్యక్షుడు రావికంటి ప్రసాద్, కమాన్‌పూర్ వైశ్యసంఘం అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్‌ను స్థానిక వైశ్యసంఘం నాయకులు, శాలువాలతో సన్మానించారు.

నేటి నుంచి అన్నదానం

సుల్తానాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నీరుకుళ్లరోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామిఆలయంలో గురువారం నుంచి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయసంస్థచైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తెలిపారు. ఏటాలాగే స్వాముల కోసం ఈ ఏడాది కూడా అన్నదానం నిర్వహిస్తున్నామని స్వాములు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

● కార్మిక సంఘాల ధర్నాలు.. వినతి పత్రాలు అందజేత



జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్‌కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్జీ-2జీఎం ఆఫీస్ ఎదుట కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు జీఎం కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నా కేంద్రం ఏకపక్షంగా చట్టాలను సవరణ చేయడం అనైతికమని, పోరాడి సాధించుకున్న కార్మికహక్కులనుకోల్పోయే ప్రమాదం ఉన్నట్లు కార్మికసంఘాల నాయకులు పేర్కొన్నారు. వెంటనే నూతన లేబర్‌కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాలరాజిరెడ్డి, కార్మిక సంఘాల నాయకులు ఎల్ ప్రకాష్, రాజారత్నం, జిగురు రవీందర్, అయిలి శ్రీనివాస్, కుంట ప్రవీణ్, ఉల్లి మొగిలి, కొత్త సత్యనారాయణరెడ్డి, సాంబశివరావుతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



● నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఇఫ్టూ నాయకులు బుధవారం ఆర్జీ-2 యాజమాన్యానికి వినతిపత్రాన్ని అందజేశారు. యూనియన్ నాయకులు బీ అశోక్, రత్నకుమార్, శ్రీనివాస్, విశ్వనాథ్‌లు ఆర్జీ-2 ఏజీఎం(పర్సనల్) అరవిందరావుకు వినతిపత్రాన్ని అందజేశారు.

జీఎం కార్యాలయం ముట్టడి..

గోదావరిఖని: ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయాన్ని సింగరేణి కార్మికసంఘాల ఐక్యవేదిక ముట్టడించింది. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్రఅధ్యక్షుడు ఐ కృష్ణ, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాములు, టీఎస్‌టీయూసీ రాష్ట్ర నాయకులు దామోదర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు విశ్వనాథం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్‌లను మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా ఉందన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని లేకపోతేదేశవ్యాప్తంగా ఆందళనచేస్తామని హెచ్చరించారు. ధర్నాలో నాయకులు సారయ్య, దావు రమేష్, నరేష్, రత్న కుమార్, శ్రీనివాస్, మల్లేషం, రాంచందర్, ప్రసాద్, నర్సయ్య, సంతోష్ పాల్గొన్నారు.

● ఆర్‌జీ-1 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ కార్మికసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌జీ-1 జీఎంకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో నాయకులు కొరిమి రాజ్‌కుమార్, శ్రీనివాస్, తుమ్మల రాజారెడ్డి, మాదాసు రామమూర్తి, వడ్డేపల్లి శంకర్, మాదనమహేష్, ఆరెల్లిపోషం, కచ్చకాయల సదానందం, మెండెశ్రీనివాస్, రాజమౌళి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్రం కుట్రలు పన్నుతోందని హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ పశ్చిమబెంగాల్, తమిళనాడు ముఖ్యమంత్రులు కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను అమలు చేయమని ఖరాఖండిగా చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీ, సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఎం, సీఐటీయూ నాయకులు కూడా లేబర్ కోడ్‌లను అమలు కాకుండా ముఖ్యమంత్రిని ఒప్పించి అసెంబ్లీలో తీర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా నిరసన చేపడుతామన్నారు.

రామగిరి: లేబర్‌కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ సింగరేణి జేఏసీ నాయకులు నాగెల్లి సాంబయ్య, కోట రవీందర్‌రెడ్డి, కొంరయ్య, ట్రేడ్‌యూనియన్ నాయకులు పెద్దసంఖ్యలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం పెద్దపల్లిజిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్జీ-3జీఎం సుధాకర్ రావుకు వినతిపత్రాలను అందజేశారు. నిరసనలో నాయకులు దేవ శ్రీనివాస్, శ్రీకాంతారావు, కేశవరావు, రవిశంకర్, వివిగౌడ్, పాల్గొన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ గేట్‌నంబర్2వద్ద జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ చట్టాలవల్ల యాజమాన్యాలకు లాభం తప్పితే కార్మికులకు ఎలాంటి లాభం లేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకుని, పాతవిధానాలను యథావిధిగా కొనసాగేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, చిలుక శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, ఎడపాక లక్ష్మణ్, రాదారపు రాజమల్లయ్య, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్



ఆర్జీ-2 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు

రాజ్యాంగ ప్రాధాన్యంపై అవగాహన ఉండాలి

రామగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారతరాజ్యాంగ ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఆర్జీ-3జీఎం సుధాకర్‌రావు అన్నారు. బుధవారం జీఎంకార్యాలయంలో భారతరాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశానికి జీఎం ముఖ్యఅతిథిగా హాజరై రాజ్యాంగ ప్రవేశికను చదివారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్యసంఘాల నాయకులు సంతోష్, రవికుమార్, అధికారులు మురళికృష్ణ, శేఖర్‌బాబు, బండి సత్యనారాయణ, జనార్థన్‌రెడ్డి, ఐలయ్య, సునీల్‌ప్రసాద్, వివిధ విభాగాల క్లరికల్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్జీ-2లో...

యైటింక్లయిన్‌కాలనీ: రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఆర్జీ-2 యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆఫీషియేటింగ్ జీఎం రాముడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునిక ప్రజాస్వా మ్యంలో మనదేశ రాజ్యాంగం విశిష్టతను సంతరించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ జీ రవీందర్, ఏజీఎం(పర్సనల్) అరవిందరావుతో పాటు వివిధ విభాగాల అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికవర్గ వ్యతిరేకి ఎన్డీయే సర్కార్

● ఐఎన్‌టీయూసీ జాతీయ నేత బాబా సలీం భాషా

జ్యోతినగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ కార్మిక వ్యతిరేకచర్యలకు పాల్పడుతున్నదని ఐఎన్‌టీయూసీ జాతీయకార్యదర్శి బాబర్‌సలీం భాషా ఆరోపించారు. బుధవారం ఎన్‌టీపీసీలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల తర్వాత సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా సవరించడం అన్యాయమన్నారు. కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, వీటి వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు. దేశంలోని అన్ని కార్మికసంఘాలు లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తున్నాయన్నారు. తక్షమే మోదీప్రభుత్వం కోడ్‌ల అమలు నిలిపివేయాలని లేనిపక్షంలో అన్ని సంఘాలతో కలిసి జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పట్ల జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవరించడం సరైంది కాదన్నారు. ప్రోటోకాల్‌ను పాటించకపోవడం, ఎంపీ పట్ల వివక్షతతో అధికారులు వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండించారు. ఏడు నియోజకవర్గాలకు ప్రతినిధిగా ఎంపీ అన్న విషయం అధికారులు మరిచిపోవద్దన్నారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లాఅధ్యక్షుడు భూమన్న, చందర్, ఆరేపల్లి రాజేశ్వర్, గోశిక రవి, శంకర్, రాచకొండ కోటేశ్వర్లు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబర్ సలీం భాషా

అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



విగ్రహ ప్రతిష్ఠాపనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శాస్త్రినగర్‌లో నిర్మించిన ఆలయంలో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, పావని దంపతులు బుధవారం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్పస్వామి కరుణ, కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణరావు దంపతులను సన్మానించారు. వేడుకల్లో సాయిరిమహేందర్, అయ్యప్ప ఆలయకమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

● మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అనాదిగా బీసీల సామాజిక వర్గాన్ని కాంగ్రెస్‌పార్టీ మోసం చేస్తూనే వస్తుందని మాజీఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. స్థానికసంస్థల ఎన్నికల వేళ తననివాసంలో బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ముఖ్యనేతలతో బుధవారం పుట్ట మధు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీల సామాజిక వర్గాలను కాంగ్రెస్‌పార్టీ మోసం చేస్తున్న తీరును బీసీ వర్గాలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని బీసీలను స్థానిక ఎమ్మెల్యే కుటుంబం వాడుకొని పట్టించుకోవడం లేదన్నారు. మహాముత్తారం, పలిమెల మండలాల్లో ఒక్కబీసీ కూడా సర్పంచ్ అయ్యే అవకాశం కల్పించలేదన్నారు. ప్రతిగ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పని చేయాలని సూచించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ముత్తారం: ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని రాజయ్య, సుందిల్ల బానయ్య ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలను మాజీఎమ్మెల్యే పుట్టమధుకర్ బుధవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

జీడి సారయ్యను అరెస్ట్ చేయాలి

రామగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణులను అవహేళన చేసే విధంగా పాటపాడిన జీడి సారయ్యను తక్షణమే అరెస్ట్‌చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ బ్రాహ్మణసేవాసంఘ సమాఖ్య రాష్ట్రకోశాధికారి సముద్రాల విజయసారథి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సారయ్య మాటలు, పాటలు బ్రాహ్మణ సమాజం మనోభావాలపై దాడిగా పరిగణిస్తామ న్నారు. రాజ్యాంగబద్ధంగా ఒకకులాన్ని తక్కువ చేసి మాట్లాడేహక్కు ఎవరికీ లేదనే విషయాన్ని గుర్తుచేశారు. అతనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బ్రాహ్మణులు ఐక్యపోరాటాలకు పిలుపు నిస్తా మని హెచ్చరించారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సుల్తానాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచిభవిష్యత్‌ను అందుకోవాలని సుల్తానాబాద్ ఎస్ఐ వేణుగోపాల్ సూచించారు. పట్టణంలోని శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో రామగుండం కమిషనరేట్ కళాబృందం వారి ద్వారా ఏర్పాటు చేసిన డ్రగ్స్, షీటీం, డయల్100, సైబర్ క్రైమ్ తదితర వాటిపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీస్ కళాబృందం వారు ఆటపాటలతో విద్యార్థులను చైతన్యంచేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ప్రిన్సిపాల్స్ బండారికమలాకర్, బాలు, అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఐ వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీకేంద్రాల నిర్వాహకులు సుభాషిని సూచించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అన్నప్రసాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు చిన్నారులకు తొలిసారిగా పౌష్టికాహారాన్ని అందించారు. అలాగే తల్లులకు చిన్నారుల పోషణ పట్ల అవగాహన కలిగించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సుజాత, సమీర, వినోద, అంగన్‌వాడీ టీచర్లు సుభాషిని, అంజలి, పద్మ, తల్లులు పాల్గొన్నారు.

పలు కంపెనీల్లో ట్రినిటీ విద్యార్థులకు ఉద్యోగాలు

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లిలోని ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఎంఎన్సీ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకతీయ సాండ్‌బాక్స్ సంస్థ ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ట్రినిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయాలనే ధృడనిశ్చయం వారిని విజయం వైపు నడిపించిందన్నారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇండస్ట్రీస్ ఓరియెంటెడ్ శిక్షణ అందిస్తూ, వారి కేరీర్‌కు మంచిమార్గం సిద్ధం చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీతారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ రామచందర్, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

బీసీ ఉద్యమాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలి

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యమాలలో మహిళలు భాగస్వామ్యం కావాలని బీసీసామాజిక ఉద్యమకారుడు తాడూరి శ్రీమాన్నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి ఆర్యవైశ్యభవన్‌లో భారతరాజ్యాంగం, బీసీఉద్యమాల్లో మహిళల భాగస్వామ్యంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగమే మన ఆయుధమని బీసీల హక్కుల సాధనలో మహిళలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండారి వసంత, అయిల సర్వాప, రామడుగు ప్రేమలత, సుశీల, సరోజ, పాల్గొన్నారు.

పెద్దకల్వలలో ఫ్లెక్సీల తొలగింపు

పెద్దపల్లి రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకోడ్ అమల్లోకి రాగా బుధవారం మండలంలోని పెద్దకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీ అధికారులు తొలగించారు. గ్రామంతోపాటు రాజీవ్‌రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీకార్యదర్శి నిషాంత్‌రావు సిబ్బందితో తొలగించారు.

విద్యతోనే మహిళా సాధికారత

ఓదెల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే మహిళా సాధికారత సాధించవచ్చని జిల్లా మహిళా సాధికారతకేంద్రం సమన్వయకర్త డాక్టర్ దయా అరుణ అన్నారు. జిల్లా మహిళా సాధికారతకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గూడెంలో బాల్యవివాహాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ, ఉపాధ్యాయులు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కూలి రేట్లను పెంచాలి

కళ్యాణ్‌నగర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): హమాలీల కూలి రేట్లను పెంచాలని వీరాంజనేయ హమాలీ సహకారసంఘం అధ్యక్షుడు పాతపెల్లి ఎల్లయ్య వ్యాపారులను డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హమాలీ కార్మికులు వ్యాపారులతో చేసుకున్న ఒప్పందం ముగిసి 15రోజులు అవుతోందన్నారు. నూతనంగా హమాలీ కూలీల రేట్లు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 70శాతం కూలీ రేట్లు పెంచాలని కోరారు. సమావేశంలో మహేందర్, బండి సంపత్, పున్నం కిషన్, ముష్కె రవి, నర్సయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, కొమురయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.